కె.ఎస్.ఆర్.దాస్
పింజల నాగేశ్వరరావు

-: తా రా గ ణ ం :-

రామకృష్ణ	జ్యోతిలక్ష్మి
సత్యనారాయణ	విజయశ్రీ
ప్రభాకరరెడ్డి	ధనశ్రీ
త్యాగరాజు	సూర్యప్రభ
రామదాసు	బాలకృష్ణ
కోళ్ళ సత్యం	భీమరాజు
మిష్టర్ మద్రాసు	కె. కె. శర్మ

మరియు

హెలెన్, జయశ్రీ-టి.

డిస్ట్రిబ్యూటర్సు :

ఆంధ్ర : శ్రీ కళ్యాణి పిక్చర్సు

సీడెడ్ : శ్రీ గౌరీ పిక్చర్సు

నైజామ్ : పి. యస్. ఆర్. పిక్చర్సు

మైసూరు : అజంతా మూవీస్

"పిల్లా? పిడుగా?"

[ఈస్ట్‌మన్ కలర్]

కథా సంగ్రహము:

గుళ్లో లింగాన్ని కావాలంటాడు బందిపోటు రాఖా!

గుడినే మింగాలంటాడు మానవత్వం నశించిన భీకూ!!

నేను నాలుగంటే నాలుగే...మూడంటే మూడే - అంటాడు గజదొంగ గంగూ!!!

రత్నగిరి కొండల్లో - బందిపోట్లూ, చెరువులో మొసళ్ళూ పోతేగాని గ్రామం బాగుపడదంటాడు జయసింగు.

అన్యాయం నశించాలి అంటాడు అమర్.

"ధర్మ సంస్థాపనార్థాయ యుగే యుగే" అన్నట్టు అన్యాయాక్రమాలు ఎక్కడున్నాయో అక్కడ ప్రత్యక్షమౌతుంది నీలూ.

గుర్రాలు ఎక్కుతుంది!

మొసళ్ళతో కలియబడుతుంది!!

బందిపోట్లతో తలపడుతుంది!!!

ఉక్కుఛాతీ వీరులం అనుకున్న వస్తాదులను గడ్డి కరిపిస్తుంది. వల వేసి పట్టినవాడి వొళ్ళు వాయగొట్టి చెట్టుకి కడుతుంది.

ప్రతిజ్ఞచేసి ప్రతీకారంకోసం తహతహ లాడుతుంది.

ఆc!...ఆడపిల్ల అదేం చేస్తుంది అన్నారు.

మీసం తిప్పిన మొగధీరులూ, కత్తులు కలిపిన శూరులూ, తుపాకులెత్తిన క్రూరులూ మంచినీళ్ళు అడక్కుండా చిత్తయిపోయారు.

చంపుతాం అన్నవాళ్ళు చచ్చారు; కాలుస్తాం అన్నవాళ్ళు కూలిపోయారు. చిత్రవధ చేస్తాం అన్నవాళ్ళు చిత్రహింసకు గురి అయ్యారు.

ఇవన్నీ చేసింది ఒక్క ఆడపిల్ల!

ఉరుములా ఘర్జించింది. అగ్నిపర్వతంలా పేలింది. సముద్రంలా పొంగింది. శత్రువుల గుండెల్లో భూకంపాలు సృష్టించింది.

అదిరిపోయారు!

బెదిరిపోయారు!!

చెదిరిపోయారు!!!

దడదడలాడే గుండెల్ని చేత్తో పట్టుకున్నారు. ముక్కుమీద వేలేసుకున్నారు.

అమ్మో ఇది "పిల్లా? పిడుగా?" అన్నారు.

హృదయాన్ని జలదరింపజేసే సంఘటనలు! కన్నుల పండుగ చేసే ప్రకృతి దృశ్యాలు! కవ్వించే సంగీతం! కైపెక్కించే హెలెన్, జయశ్రీ-టి. (బొంబాయి తారలు), జ్యోతిలక్ష్మిల నృత్యాలు! అన్నిటినీ మించిన ఈస్ట్‌మన్ కలర్ ఛాయాగ్రహణం. ప్రతి ఫ్రేము లోనూ కనిపించే దర్శక ప్రతిభ, గుర్రాల పరుగులూ, తుపాకీల మోతలూ, ప్రాణాలతో చెలగాటమాడే క్రూరులూ, మంచిని కాపాడే వీరులూ, ఇవన్నీకాక మరెన్నో అద్భుత సంఘటనలూ ఒక చిత్రంగా రూపొందించి - పి. యస్. ఆర్. పిక్చర్సువారు అందిస్తున్న గొప్ప సాహస చిత్రం **"పిల్లా? పిడుగా?"**

నిర్ణయించాల్సిన బాధ్యత ప్రేక్షకులదే!

— ... —

-: పాటలు :-

పాట 1

రచన : ఆరుద్ర   పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి

కాముడా కాముడా వలలో
కైపెక్కి పోతుంది వలలో
జలకాలు ఆడంగ వలలో
జతగాడు లేడాయె వలలో
నీకైన నాసోకు నీటిలో తడసినా
ఘాటెక్కి పోతుంది వలలో
అయ్యో రామా ... అయ్యో రామా ... ||కాముడా||
దొండపండులాంటి పెదిమ
కొండనిమ్మల వంటి ఒళ్ళు
పనసతొనలవంటి వయసు
పంచదారవంటి మనసు
నాముద్దు మురిపాలు నే మూటకట్టాను
నీసొమ్ము చేస్తాను రారో ... ... ||కాముడా||
ఈడొచ్చినాగాని నాకు
తోడెవ్వరూలేరు రాజా
రామసిలకను నేనున్నా
గోరువంకవు నువ్వు రాజా
నాఇంపు నాసొంపు నువు దోచుకోనంటె
నే బతుకలేనయ్య రారో ... ... ||కాముడా||

పాట 2

రచన : వీటూరి **పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి**

జమాలకడి జమ్మ ! ఇది
గుమాలకడి గుమ్మ ... ...
రంజుమీద వున్నాను ! రావయ్యా ! రామయ్యా !
దోరవయసు – దోసపండురా ! మాంవా !
దోసుకుంటె – సేయినిండురా ! ఒక్కసారి
సూసుకుంటె – కడుపు నిండురా !
పట్టుకోక – కట్టాలిరా ! మాంవా !
గట్టిసరుకు – పెట్టాలిరా ! ఆపైన
నాతో జత – కట్టాలిరా ! ... ...
నీ బులుపు ! నా వలపు ! బాగా తీరాలిరా ! ॥జమాలకడి॥
బంతిపూల – తోటుందిరా ! అందులో
వాటమైన – సోటుందిరా ! నీతో
బంతులాట – ఆడాలిరా !
సందెవేళ రావాలిరా ! నాతో
సరదాగ వుండాలిరా ! మన సరసము !
సుక్కలన్ని – సూడాలిరా !
ఆమోజు – ఈరోజు – సెబితే తెలవదు ! రా ! రా !
॥జమాలకడి॥

పాట 3

రచన : ఆరుద్ర పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి

చుక్కేసుకొచ్చా - నీ
తిక్క కుదిరిస్తా
సిగ్గుతెర తీస్తా - చిందులాడిస్తా
చిన్నోడ చూస్కోరా!

దూకితే - ఇది సివంగిపిల్ల
నవ్వితే - ఇది లవంగి మొగ్గ
తియ్యగా - వెర్రిగా - చేసుకో విందులు
తెగించి చూడు - బిగించి చూడు... ... ॥చుక్కే॥

నీలో ఖలేజ వుంటే
నేనే కులాస యిస్తా
వెచ్చగ పచ్చగ సందిట చేర్చుకో
మజాలే చేస్తా - తమాష దేఖో... ... ॥చుక్కే॥

పాట 4

రచన : ఆరుద్ర పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి

ఈ వయ్యారి గువ్వ!
పసందుగా ఉందా! పన్నెకాడ!
పట్టంగ వస్తావు - నే పారిపోతానురో
అమ్మతోడు, ఈ తల్లితోడు, నిన్ను గిజగిజ లాడిస్తానురో -
ఓలమ్మో... జేజమ్మో... జేజమ్మో... మాయమ్మ....
॥ఈ వయ్యారి॥

బాకులా, చాకులా, నే పదును తేలానురో
సోకులు, సొంపులు, నీగుండె దోలిచేనురో
నా వెంట పడతావు, ఇబ్బంది పడతావురో
అమ్మతోడు, ఈ తల్లితోడు, నిన్ను చిక్కులో పెడతానురో
॥ఈ వయ్యారి॥

మెరుపులా కులుకుతు, మిరుమిట్లు గొలిపేనురో
మెరికలా చురుకుగా, మేను మెలికల్లు తిరిగేనురో
గమ్మత్తు చేస్తాను, గుమ్మెత్తిపోతావురో
అమ్మతోడు, ఈ తల్లితోడు, నువ్వు బుట్టలో పడతావురో
॥ఈ వయ్యారి॥

పాట 5

రచన : డా॥ సి. నారాయణరెడ్డి

పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి

తీయని అందం
తీరని తాపం!
సన్నజాజిలా విచ్చుకున్నది
వెచ్చవెచ్చగా వేచియున్నది
అద్దాల చెక్కిళ్ళ ముద్దుల్లో తేలించరా!
చురుకైన చిన్నదిరా
పరువంలో వున్నదిరా!
రూపే గులాబి! చూపే కిలాడి
ఏపుగా వుందిరా

మధువు పొంగింది! మనసు ఝుమ్మంది!
పెదవి రమ్మంది! లెమ్మంది! ఇమ్మంది రా!

నిలువెల్ల నిగనిగలే
బులిపించే మిలమిలలే
వస్తా షికారు! ఇస్తా హుషారు
ఉండు తయ్యారు!
తలపు లూరిస్తా! వలపు లందిస్తా!
తనివి తీరుస్తా! నవ్విస్తా! కవ్విస్తా! రా!

— శుభం —

-: సాంకేతిక శాఖలు :-

దర్శకత్వం	కె. ఎస్. ఆర్. దాస్
నిర్మాత	పింజల నాగేశ్వరరావు
సంగీతం	సత్యం
కథ	కృష్ణమోహన్, ఎం. ఆర్. ఎస్. ప్రసాదరావు
సంభాషణలు	కృష్ణమోహన్
పాటలు	ఆరుద్ర, వేటూరి, డా॥ సి. నారాయణరెడ్డి
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ	వి. దేవరాజ్, W. I. C. A.
కళ	బి. నాగరాజన్
నృత్యాలు	కె. యస్. రెడ్డి
ఎడిటింగ్	కందస్వామి
స్టంట్స్	మాధవన్
స్టిల్స్	రామస్వామి
కాస్ట్యూమ్ డిజైనర్	ఎం. ఆర్. ఎస్. ప్రసాదరావు
కాస్ట్యూమ్స్	వెంకటేశ్వరరావు
మేకప్	సాంబయ్య, కృష్ణ, సింగ్
ప్రొడక్షన్ కంట్రోలర్	జి. పృథ్వీరాజ్
అసోసియేట్ డైరెక్టర్	కృష్ణకిశోర్
స్టూడియో	వాహిని, ఎ. వి. ఎమ్., సత్య, భరణి
ప్రెస్ రిలేషన్స్	శ్రీకృష్ణ
పబ్లిసిటీ డిజైన్స్	ఎ. ఎస్. మూర్తి
సాంగ్ రికార్డింగ్	కోటేశ్వరరావు (జెమిని)
కలర్ ప్రాసెస్	జెమిని కలర్ లేబొరేటరీ

శ్రీ రామకృష్ణా ప్రింటింగ్ వర్క్సు, విజయవాడ-2.


పిల్లా పిడుగా
కె.ఎస్.ఆర్.దాస్
పింజల నాగేశ్వరరావు